నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## టాటాకు పీవీ అవార్డు

టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటాకు పీవీ నర్సింహారావు మెమోరియల్ అవార్డు లభించింది. దాతృత్వ రంగంలో చేసిన సేవలకు ఈ అవార్డును మార్చి 16న టాటాకు అందజేశారు. ఏటా సంక్షేమం, మానవతా కారణాల కోసం అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పేరుమీద స్మారక పురస్కారాన్ని అందిస్తున్నారు.

nipuna
Every Wednesday Free Supplement
07.
24 ఏప్రిల్ 2024
పేజీలు 8

# ఐఐటీ సీటు వదిలి.. సివిల్స్ వైపు

**విద్యార్థిని తన కిష్టమైన దానిలో ప్రోత్సహిస్తే తప్పక విజయం సాధిస్తారనే దాన్ని రుజువు చేశాడు సివిల్స్‌లో 173వ ర్యాంక్ సాధించిన ధీరజ్ రెడ్డి. ఐఐటీ ఢిల్లీలో సీఎస్ఈ ఏడాదిన్నర చదివి, మంచి సీజీపీఏ సాధించినా తనలోని మాటను తల్లిదండ్రులకు చెప్పి సీటు వదిలేసి ఇంటికొచ్చాడు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డా. జీ రాంరెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ పూర్తిచేశాడు. అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేసి నాలుగో ప్రయత్నంలో సివిల్స్ సాధించాడు. విజయ ప్రస్థానం ఆయన మాటల్లో....**

- మాది నల్లగొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) అల్వాల గ్రామం. నాన్న పెంకీస్ సత్యనారాయణ రెడ్డి. రిటైర్డ్ ప్రిన్సిపాల్. అమ్మ హేమలత. రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లిష్). 1-5వ తరగతి వరకు నల్లగొండలోని సెయింట్ అల్ఫాన్సెస్‌లో, 6-10 వరకు ఎస్‌పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో, ఇంటర్ మాదాపూర్ శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో చదివాను. ఐఐటీ ఢిల్లీలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ ఏడాదిన్నర చదివి ఇష్టంలేక ఇంటికి వచ్చేశాను. తర్వాత ఉస్మానియా డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో బీఏ పూర్తి చేశాను. సర్వీస్ మోటోతో ఇటువైపు వచ్చాను.

**స్ఫూర్తి..**


- నాన్న రిటైర్‌మెంట్ కార్యక్రమానికి వెళ్లాను. అక్కడ నాన్న విద్యార్థుల కోసం స్థానికులు, పెద్దల సహకారంతో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసిన తీరు నన్ను ఆలోచింపచేసింది. ప్రభుత్వ పథకం కానప్పటికీ నాన్న చొరవ తీసుకుని విద్యార్థులు ఎవరూ కాలేజీ డ్రాపవుట్ కావద్దని చేసిన తీరు నన్ను కదిలించింది. ప్రిన్సిపాల్ స్థాయిలోనే ఇంత చేస్తే పెద్ద ఆఫీసర్ అయితే ప్రజలకు ఇంకా మంచి సేవ చేయవచ్చనే భావనతో సివిల్స్ వైపు అడుగులు వేశాను.

**నాలుగో ప్రయత్నంలో..**

- మొదటి ప్రయత్నంలో విఫలమయ్యాను. రెండో ప్రయత్నంలో ఇంటర్వ్యూ వరకు వెళ్లాను. కానీ 16 మార్కులతో మిస్సయ్యింది. మూడో ప్రయత్నంలో ప్రిలిమ్స్‌లో అర్హత సాధించలేకపోయాను. నాలుగో ప్రయత్నంలో 173వ ర్యాంక్ సాధించాను.

**ప్రిపరేషన్..**

- ఎన్‌సీఈఆర్‌టీ బుక్స్, జాగ్రఫీ కోసం 11, 12 బుక్స్‌తో పాటు జీసీ లియాంగ్, ఇండియన్ జాగ్రఫీ, ఇండియన్ ఇండస్ట్రీకి మాజిద్ హుస్సేన్, మోడ్రన్ ఇండియన్ హిస్టరీకి స్పెక్ట్రమ్ బుక్స్, ఆర్ట్ అండ్ కల్చర్‌కు నితిన్ సింఘాని, పాలిటీకి లక్ష్మీకాంత్ బుక్, కరెంట్ అఫైర్స్ కోసం విజన్ ఐఏఎస్ మెటీరియల్ చదివాను.
- పీఆర్ఎస్, పీఐబీ వెబ్‌సైట్స్ ఫాలో అయ్యాను. న్యూస్‌పేపర్స్ చదివాను. ఎకానమీ కోసం శ్రీరామ్ ఐఏఎస్ ఢిల్లీ మెటీరియల్, బడ్జెట్, ఎకానమీ సర్వేలను ఫాలో అయ్యాను. ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోసం శంకర్ ఐఏఎస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇంటర్నల్ సెక్యూరిటీ కోసం సివిల్స్ టాపర్ శృతి శర్మ నోట్స్ (టెలీగ్రామ్ చానల్‌లో), సివిల్స్‌కు సంబంధించి 'ఫ్రీ యూపీఎస్సీ మెటీరియల్' అనే వెబ్‌సైట్‌లో అన్నీ లభిస్తాయి.
- ఎథిక్స్ కోసం డీకే బాలాజీ/ శృతి శర్మలవి ఫాలో అయ్యాను. రెండింటిలో ఏదో ఒకటి సరిపోతుంది. మెయిన్స్ కోసం కంటిన్యూగా మాక్ టెస్ట్ సిరీస్ రాయాలి. మూడు గంటల సమయం పెట్టుకుని ప్రాక్టీస్ చేయాలి. వారానికి ఒకటైనా రాయాలి.


ధీరజ్ రెడ్డి
173వ ర్యాంక్

**ఆప్షనల్..**

- ఆంత్రోపాలజీ.. దీన్ని తీసుకోవడానికి ప్రధాన కారణం ఇదొక యూనిక్ సబ్జెక్ట్. దీన్ని చదవడం ప్రారంభించాక ఆసక్తి మరింత పెరిగింది. అంతేకాకుండా గతంలో ఎక్కువమంది ఈ ఆప్షనల్‌తో సక్సెస్ సాధించారు. కోచింగ్ కానీ, మెటీరియల్ కానీ విస్తృతంగా లభిస్తుంది. ఈ అన్ని కారణాలతో దీన్ని ఆప్షనల్‌గా తీసుకున్నాను. నాలుగు సార్లు ఆప్షనల్స్ మార్చకుండా ఆంత్రోపాలజీ తోనే రాశాను.

**ఇంటర్వ్యూ విశేషాలు..**

- ఆర్మీ లెఫ్టినెంట్ జనరల్ రాజ్ శుక్లా ప్యానెల్ ఇంటర్వ్యూ చేసింది. 25 నిమిషాలు ఇంటర్వ్యూ జరిగింది.
- నా హాబీస్‌పై ఎక్కువగా ప్రశ్నలు అడిగారు. అదేవిధంగా గుడ్ గవర్నెన్స్, రూల్ ఆఫ్ లా, హిస్టరీ, మైథాలజీ, వేదాలపై ప్రశ్నలు అడిగారు. మాల్దీవులు, ఇండియా మధ్య సంబంధాలపై ప్రశ్నలు అడిగారు.

**కోచింగ్...**

- కొన్ని కాన్సెప్ట్స్ కోసం కోచింగ్ అవసరం. ముఖ్యంగా ఎకానమీ వంటి వాటిలో టెక్నికల్ ఎలిమెంట్స్ కోసం కోచింగ్ తీసుకోవాలి. హైదరాబాద్‌లో కొన్ని సెంటర్లలో ఆయా విషయాలకు సంబంధించి కోచింగ్ తీసుకున్నాను.

**రోజుకు ఎంత సమయం....**

- ప్రిపరేషన్ అనేది వ్యక్తికి వ్యక్తికి మారుతుంది. నేను రోజుకు 8-10 గంటల పాటు చదివాను.
- ఎగ్జామ్స్ దగ్గర పడ్డప్పుడు కొంచెం ఎక్కువగా చదివాను.
- తల్లిదండ్రులు, ముఖ్యంగా నా ఫ్రెండ్స్ అశోక్, సూర్య, సుధీర్, గిరిజ నన్ను బాగా ఎంకరేజ్ చేశారు. నాకు ధైర్యాన్ని ఇచ్చారు. నాకంటే వారికే నామీద నమ్మకం ఎక్కువ. నేను తప్పక విజయం సాధిస్తానని వారు చెప్పేవారు.

**భవిష్యత్తు అభ్యర్థులకు...**

- మనమీద మనకు నమ్మకం ఉండాలి. ఇది లాంగ్ ప్రాసెస్. ఓపిక, స్థిరత్వం అవసరం. కష్టం వచ్చినా భయపడ వద్దు, వెనుకడుగు వేయవద్దు. చేసే పనిని ఇష్టపడి చేయాలి.
- ముఖ్యంగా టెస్ట్ సిరీస్, ప్రీవియస్ పేపర్స్ సాల్వ్ చేయడం చాలా ముఖ్యం
- సిలబస్ మైండ్‌లో ఉండాలి.
- ఒక మెంటార్ ఉంటే మంచిది. పీర్ గ్రూప్ ఉంటే చాలా ఉపయోగంగా ఉంటుంది.
- టాపర్స్ నోట్స్ చాలా ఉపయోగపడతాయి. ముఖ్యంగా శృతి శర్మ, రోజా రాజమణి, అమిత్ నారాయణ్ వంటి టాపర్స్ నోట్స్ చాలా ఉపయోగ పడ్డాయి.


**లక్ష్యం..**

- సివిల్ సర్వెంట్‌గా ట్రైబల్ వాళ్లకు హెల్ప్ చేయాలనుకుంటున్నాను. హెల్త్, న్యూట్రిషన్, ఉమెన్ ఇష్యూస్‌పై పనిచేయాలని ఉంది.

ఎడ్యుకేషన్ డెస్క్

# Scholarships

| | |
|---|---|
| **Name :** | **DXC Progressing Minds Scholarship Program 2023-24** |
| **Description**: | The Institution of Engineering and Technology (IET) is inviting applications from undergraduate engineering students to sharpen their creativity, innovation, leadership, and excellence. The scholarship aims to recognise and nurture future engineering leaders in India. |
| **Eligibility:** | Open for students studying in the 1st, 2nd, 3rd, or 4th year of a full-time regular undergraduate engineering program (in any field) at an AICTE/UGC-approved institution. The scholarship is also open for lateral entry students who join a B.Tech. program in the 2nd year. They must have cleared all regular credit courses in a single attempt. Applicants must have scored at least 60% in aggregate or an equivalent CGPA of at least six on a 10-point scale in the semesters cleared so far. |
| **Prizes & Rewards:** | Scholarships worth INR 10,00,000 |
| **Last Date to Apply:** | 31-05-2024 |
| **Application mode:** | Online applications only |
| **Short Url:** | www.b4s.in/namasthe/IET4 |







| | |
|---|---|
| **Name :** | **Global Scholarship Program AIS 2024** |
| **Description**: | Global Scholarship Program AIS 2024 is an opportunity offered by AIS Technolabs Pvt. Ltd. to undergraduate and postgraduate students. The main objective of this scholarship programme is to provide financial support and leadership opportunities to students in their preferred subjects. |
| **Eligibility:** | Open for citizens of India or any country/region. Applicants must have completed secondary school/high school education. Students must have applied for an undergraduate/postgraduate course in any subject from an accredited college/institution/university in the world. Candidates must have completed at least one term in the respective course and should not be a college dropout. |
| **Prizes & Rewards:** | An annual scholarship up to two years and other benefits |
| **Last Date to Apply:** | 15-05-2024 |
| **Application mode:** | via email only at - sunnyc@aistechnolabs.com |
| **Short Url:** | www.b4s.in/namasthe/GSPA6 |



| | |
|---|---|
| **Name :** | **Kotak Suraksha Scholarship Program 2024-25** |
| **Description**: | Kotak Securities Limited (KSL) invites applications from students studying in Classes 9 to 12 or pursuing general/professional graduation. |
| **Eligibility:** | Open to PwD applicants currently studying in Classes 9 to 12 or pursuing general/professional graduation in India. Applicants must have secured at least 55% marks in their previous academic year. PAN India applicants are eligible. Annual family income of the applicants must not exceed INR 3,20,000. |
| **Prizes & Rewards:** | Scholarship up to INR 1,00,000 per year |
| **Last Date to Apply:** | 30-04-2024 |
| **Application mode:** | Online applications only |
| **Short Url:** | www.b4s.in/namasthe/KSSP1 |